
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 28.3, కనిష్ఠం 12.2
ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
ఆదివారం 24 నవంబరు 2024







● జిల్లా మీదుగా వెళ్తున్న 44వ జాతీయ రహదారి

దొరికితేనే.. దొంగ!

- జిల్లాలో అక్రమ రవాణాకు అడ్డాగా మారిన 44వ జాతీయ రహదారి
- రేషన్ బియ్యం, గంజాయి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు
- సరిహద్దు చెక్‌పోస్టుల్లో కరువవుతున్న నిఘా
- ఏదైనా సమాచారం వస్తేనే అధికారుల హడావుడి
- జిల్లా మీదుగా సుమారుగా 85 కిలోమీటర్ల మేర వెళ్తున్న రహదారి

ఆదిలాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉత్తర తెలంగాణ ముఖ ద్వారమైన జిల్లా మీదుగా వెళ్తున్న 44వ జాతీయ రహదారి అక్రమ రవాణాకు అడ్డగా మారిందన్న ఆరోపణలు వెలువెల్లుతున్నాయి. నిత్యం ఈ మార్గం గుండా వేలాది వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. మహారాష్ట్ర, జిల్లా సరిహద్దుల్లో ఉన్నా భోరజ్ చెక్‌పోస్ట్ వద్ద నామ మాత్రంగానే తనిఖీలు నిర్వహించడంతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడడం లేదన్నా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దొరికితేనే దొంగ..లేదంటే దొరా..అన్న చందంగా అక్రమ దందాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అడపా దడపాగా పోలీసులు నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో అక్రమ దందాలు గుట్టురట్టవుతున్నా..చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గుట్టుగా సాగుతున్న అక్రమ రవాణాకు పూర్తి స్థాయిలో అడ్డుకట్ట పడడ లేదన్నా ఫిర్యాదులు వస్తున్నాయి. తాజాగా ఉత్తరాది రాష్ట్రాల నుంచి జిల్లా మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మారణాయుధాలను తరలిస్తున్న ముఠా పోలీసులకు పట్టుబడడం జిల్లాలో కలకలం రేపుతుంది. ఇలా రహదారి మీదుగా నిత్యం అధికారుల కళ్లుగప్పి అక్రమ రవాణా జోరుగా సాగుతున్న అడ్డుకట్ట వేసేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా జిల్లా సరిహద్దులపై ప్రత్యేకదృష్టిని సారిస్తే మరెన్నో అక్రమ వ్యవహారాలు బయట పడే అవకాశం ఉందన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

దర్జాగా దందాలు

జిల్లా మీదుగా 44వ రహదారి సుమారుగా 85 కిలోమీటర్ల మేర వెళ్తుంది. నేరడిగొండ మండలం ఆరేపల్లి వద్ద ప్రా రంభమై జైనథ్ మండలం డొల్లార వద్ద ముగు స్తుంది. రహదరి వెంట హైవే పోలీస్ పెట్రోలింగ్ నామమాత్రం గానే కనిపిస్తుంది. దీంతో అక్ర మం రవాణాకు అడ్డూ అదుపే లేకుండా పోతుంది. రహదారి వెంట ఉన్న దాబా హోటల్లో రహస్య ప్రాంతాలు అక్రమార్కులకు అడ్డాలుగా మారుతున్నాయి. అంతేకాకుండా ఎన్నికల సమయంలో అక్కడక్కడ వాహనాల తనిఖీలు చేపడుతున్నా.. ఇతర సమయంలో దర్జాగా అక్రమ దందాలు సాగుతున్నాయి. అంతేకాకుండా ముఖ్యంగా రాత్రి వేళలోనే రహదారి మీదుగా గుట్టుచప్పుడు గాకుండా అక్రమ రవాణా సాగుతున్నట్లు తెలుస్తుంది. ఆకస్మిక తనిఖీలను చేపడితే కొంత వరకైనా అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడే అవకాశం ఉందంటున్నారు.

అదునుచూసి అక్రమ రవాణా

నేషనల్ హైవే మీదుగా అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ముఖ్యంగా రేషన్ బియ్యం, నిషేధిత గంజాయి గుట్కా నిల్వలతో పాటు అక్రమ కలపను తరలిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. అలాగే దోపిడీ దందాలు, హవాలా సొమ్మును తరలిస్తున్నట్లు తెలుస్తుంది. జిల్లాల్లో ఈ రహదారి మీద నేరడిగొండ మండలం రోల్‌మామడ, జైనథ్ మండలం పిప్పర్‌వాడా వద్ద టోల్‌ప్లాజాలు ఉన్నా..వాహనాల తనిఖీలు చేపట్టకపోవడంతో యథేచ్ఛగా సరిహద్దులను దాటిస్తున్నారు. ఇన్నాళ్ళు మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో సరిహద్దుల్లో వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఎన్నికల అనంతరం తనిఖీలపై ఇరు రాష్ట్రాల అధికారులకు పట్టింపే లేకుండా పోయిందంటున్నారు. దీంతో కొందరు వ్యాపారులు అదును చూసి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. ఇప్పటికే ఈ రహదారిపై పలుమార్లు రేషన్ బియ్యం, కలప, గంజాయి, గుట్కా నిల్వలు పట్టుబడిన దాఖలాలు ఉన్నాయి. కొందరు వ్యాపారులైతే ఎవరికీ

(తరువాయి 6వ పేజీలో...)





విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐఈవో

కళాశాలలో డీఐఈవో తనిఖీ

గుడిహత్నూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈవో రవీందర్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మార్చిలో జరిగే వార్షిక పరీక్షల్లో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులందరూ క్రమంతప్పకుండా కళాశాలకు రావాలన్నారు. సకాలంలో సిలబస్ పూర్తి చేసి చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని అధ్యాపకులకు సూచించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

భోథ్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని బోథ్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు (ఆదివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.



క్షుద్ర పూజలు చేసిన స్థలం

సాకెరలో గుప్త నిధుల తవ్వకాలు

భోథ్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని సాకెర గ్రామంలో శుక్రవారం ఉదయం పూట గుప్త నిధుల కోసం కొంత మంది తవ్వకాలు జరిపినట్లు తెలిసింది. గుప్తనిధుల తవ్వకాల కోసం మహారాష్ట్ర నుంచి నలుగురు వ్యక్తులు చేపట్టినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అయితే గతంలో ఇదే స్థలంలో గుప్తనిధుల కోసం స్థానికులు తవ్వకాలు జరిగినట్లు పేర్కొంటున్నారు. అయితే గుప్తనిధుల కోసం వచ్చిన వారికి స్థానిక వ్యక్తుల సహకారం ఉంటుందని అంటున్నారు. పురాతనమైన గడి ఉండటంతో అక్కడ గుప్తనిధుల కోసం తవ్వకాలు జరుపుతున్నారు. గుప్తనిధుల తవ్వకాల విషయమై స్థానిక పోలీసులకు కొంత మంది సమాచారం ఇవ్వడంతో శుక్రవారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోగా ముందే మహారాష్ట్రకు చెందిన ముఠా సభ్యులు పరారీ అయినట్లు తెలిసింది. పోలీసులు లోతుగా విచారణ జరిపితే వాస్తవాలు బయటపడే అవకాశం ఉందంటున్నారు.

దశ మారనున్న తుర్కం చెరువు

- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల కసరత్తు
- బాడ్ వాచ్‌కు అనువైన ప్రాంతంగా రానున్న రోజుల్లో ఏర్పాట్లు

7 లో

బ్యాంకు ఎదుట రైతుల ఆందోళన

● పంటను విక్రయించిన డబ్బులు చెల్లించాలని బ్యాంకు అధికారులతో రైతుల వాగ్వాదం ● బ్యాంకు మేనేజర్‌ను బదిలీ చేయాలంటూ ఫిర్యాదు



బ్యాంకులో అధికారులతో గొడవ పడుతున్న రైతులు

సిరికొండ, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): పంట డబ్బులు చెల్లించాలని సిరికొండ మండలానికి చెందిన రైతులు శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట ఆందోళనకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.రెండు లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేస్తామనడంతో రూ.2లక్షలకు పైనున్న రైతులు తీసుకున్న రుణాలను బ్యాంకులకు చెల్లించలేదు. దీంతో రైతుల ఖాతాలన్నింటిని బ్యాంకు మేనేజర్ హోల్డ్‌లో పెట్టారు. ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను మార్కెట్లోకి తీసుకెళ్లి విక్రయించగా వచ్చిన పంట డబ్బులను కూడా బ్యాంకు అధికారులు ఫ్రీజింగ్‌లో పెట్టడంతో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే విషయమై శుక్రవారం పలువురు రైతులు తమ డబ్బులు తమకు చెల్లించాలంటూ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్‌తో ఆందోళనకు దిగారు. ఇదేంటనీ రైతులు బ్యాంకు అధికారులను ప్రశ్నిస్తే.. పైనుంచే ఆదేశాలు ఉన్నాయనీ, తాము ఏం చేయలేమంటూ బ్యాంకర్లు చెబుతున్నారని వారు తెలిపారు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో రైతులు ఫిర్యాదు చేశారు. తెలంగాణ బ్యాంకు మేనేజర్ ఎస్‌బీఐ జీవిత బీమా ఏజెంట్‌గా మారి స్థానిక మండల రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైతే గతంలో ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ చేశారో.. వారు తిరిగి ఈ సంవత్సరం డబ్బులు చెల్లిస్తారో.. వారికే పంట డబ్బులు చెల్లిస్తున్నారని, ఇతరులకు పంట రుణాలు, ఇతర డబ్బులు చెల్లించడం లేదన్నారు. తన స్వలాభం కోసమే ఇక్కడ విధులు నిర్వర్తిస్తూ.. ఆదివాసీ రైతులను మోసం చేస్తున్నారని రైతులు పేర్కొన్నారు. తక్షణమే బ్యాంకు మేనేజర్‌ను సిరికొండ నుంచి బదిలీ చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. క్రాఫ్ లోన్‌ను రెన్యూవల్ చేసుకుంటేనే ఆ డబ్బులు ఇస్తామంటూ బ్యాంకు అధికారులు మెలిక పెడుతున్నారన్నారు. పంట డబ్బులు రాకపోవడంతో సాగుకోసం చేసిన అప్పులు చెల్లించలేక, కుటుంబాన్ని ఎలా పోషించుకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల సమయంలో రైతుల శ్రేయస్సు కోసం ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం..అధికారంలోకి వచ్చాకా..రైతులను విస్మరించిందని వారు వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారనాన్నరు. 2023 డిసెంబరు 9లోపు రైతులు తీసుకున్న రూ.2లక్షల పంటరుణాలను మాఫీ చేయనున్నట్లు నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ రూ.2లక్షల పైనున్న పంట రుణాలను, డ్వాక్రా రుణాలను సర్కారు మాఫీ చేయకపోవడంతో పంటను విక్రయించిన డబ్బులు రైతులకు అందడం లేదు. ప్రభుత్వం రుణ మాఫీ చేస్తుందనే కారణంతో చాలా మంది రైతులు తమ లోన్లను రెన్యూవల్ చేసుకోలేదు. దీంతో బ్యాంకర్లు వారి అకౌంట్లను హోల్డ్‌లో పెట్టి.. ఖాతాలోని డబ్బులను తీసుకోకుండా ఫ్రీజ్ చేస్తున్నారు. వడ్డీ కట్టి, లోన్ రెన్యూవల్ చేసుకున్నాకే మిగిలిన పైసలు తీసుకోవాలని తేల్చి చెబుతున్నారు. ఇప్పటికే రైతు భరోసా రాక పెట్టుబడికి సతమతమవుతున్న రైతులు.. పంటను అమ్మిన డబ్బులతో రబీ సాగు పెట్టుబడి కింద పనికి వస్తాయనే ఆశతో బ్యాంకులకు వెళ్తున్న రైతులు.. తమ అకౌంట్లను హోల్డింగ్‌లో పెట్టిన విషయం తెలిసి లబోదిబోమంటున్నారు. ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలని, లేని యెడల కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగుతామని పలువురు రైతులు స్పష్టం చేశారు.

పంట డబ్బులను చెల్లించాలి

: జాదవ్ లక్ష్మీబాయి, రైతు, తుమ్మల్‌పాడ్ గ్రామం

క్రాఫ్‌లోన్ కింద తాను తీసుకున్న రుణం, డ్వాక్రా రుణం డబ్బులు సకాలంలో చెల్లించడం లేదంటూ.. ఇటీవల విక్రయించిన పత్తి పంట డబ్బులను తీసుకోకుండా బ్యాంకు అధికారులు హోల్డింగ్‌లో పెట్టారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్లో తీసుకెళ్లి విక్రయించగా వచ్చిన పైసల కోసం బ్యాంకు అధికారుల చుట్టూ ప్రతీరోజూ ప్రదక్షిణలు చేస్తున్న పట్టించుకోవడంలేదు. పంటరుణం, డ్వాక్రా రుణం చెల్లిస్తేనే డబ్బులు చెల్లిస్తామంటూ బ్యాంకు అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో చేతిలో చిల్లి గవ్వలేక కుటుంబాన్ని పోషించడం భారంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంట డబ్బులు తమ చేతికి అందించాలి.

ఆయిల్‌పాం సాగుతో అధిక ఆదాయం

● ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు : జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సుధాకర్ ● తలమడుగు మండలంలోని గ్రామాల్లో పంట పరిశీలన

తలమడుగు, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): రైతులు సంప్రదాయ పద్ధతిలో పంటలకు స్వస్తి పలికి అధిక ఆదాయానిచ్చే పంటలను సాగు చేయాలని జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సుధాకర్ కోరారు. శనివారం మండలంలోని ఖోడదు, ఉండం తదితర గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్, పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతుల సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ పంట సాగు మూడు సంవత్సరాలు అవుతుందన్నారు. వచ్చే సంవత్సరం పంట చేతికి వస్తుందన్నారు. అదే విధంగా కీటకాలు ద్వారా పరాగ సంపర్క చేయిస్తే పంట అధిక దిగుబడి వస్తుందన్నారు. ఎలడోబియస్, కామరూనీకస్, పరంపర సంపర్కం జరగడానికి దోహదపడుతుందన్నారు. ఈ కీటకాలను ఇది వరకు సాగు చేస్తున్న తోటల నుంచి తీసుకువచ్చి ఆదిలాబాద్ జిల్లాలో సాగు చేస్తున్న రైతుల తోటలో కీటకాలను వదలడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ ముక్తేశ్వరరావు, ఏరియా మేనేజర్ శ్రీకాంత్, క్లస్టర్ అధికారి రమేష్, రైతు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుధాకర్, (ఇన్‌సెట్‌లో ఆయిల్‌పాం చెట్లకు పరాగ సంపర్క కీటకాలను వదులుతున్న అధికారులు



అటవీ శాఖ మంత్రి కొండ సురేఖతో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

కవ్వాల్ టైగర్ జోన్‌లోని గ్రామాల సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే

ఉట్నూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ టైగర్‌జోన్‌లో ఉన్న గ్రామాల సమస్యలను పరిష్కరించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ కోరారు. డా.బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర కార్యాలయంలోని అటవి, పర్యావరణ మంత్రిత్వ శాఖ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో టైగర్ రిజర్వ్ గవర్నింగ్ బాడీ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కవ్వాల్ ఫారెస్టు జోన్‌లోని గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర అటవి, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి ఎమ్మెల్యే తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కవ్వాల్ టైగర్‌జోన్‌లోని ఫారెస్టులో వాహణ రాకపోకలకు కొంత మేర అనుమతి ఇవ్వాలని కోరారు. కడెం మండలంలోని అంకెన, ఇస్లాంపూర్, దొందరి గ్రామాలలో రోడ్డు సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉట్నూర్ మండలం ధర్మాజిపేట, కడెం మండలం మిద్దెచింత, పెంబి మండలం చాకిరేవు, బుర్కారెగడి గ్రామాలలో కరెంట్ సమస్యలున్నాయని అటవి శాఖ అనుమతిస్తే కరెంట్ సమస్యలు తీరుతాయని అన్నారు. లక్ష్మీపూర్ లిఫ్ట్ గిరిగేషన్ సమస్యను సైతం పరిష్కరించాలన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలు కవ్వాల్ టైగర్‌జోన్ పరిధిలో ఉన్నాయని, ఆ గ్రామాలలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్(హెచ్‌ఓఎఫ్ఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్, పీసీసీఎఫ్ (వైల్డ్‌లైఫ్) ఏలూసింగ్, డీసీసీఎఫ్ అంజనేయులు (హెడ్‌ఆఫీస్), సీఎఫ్ రాంబాబు (అమ్రాబాద్ టైగర్ రిజర్వ్), శాంతారాం(కవ్వాల్ టైగర్ రిజర్వ్), డీఎఫ్‌వోలు రోహిత్ (నాగర్ కర్నూల్), బాజీరావ్ పాటిల్ (ఆదిలాబాద్), రాజశేకర్ (నల్గొండ), ఎఫ్‌డీఓ రామ్మూర్తి, ఓఎస్డీ శంకరన్, తదితరులు పాల్గొన్నారు.

● సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

ఉట్నూర్(ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా మేడారం గ్రామంలో కొలువు దీరిన ఆదివాసీల ఆరాధ్య దేవతలు సమ్మక్క సారలమ్మలను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సమ్మక్క సారక్క గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

'మినీ స్టేడియం పనులను త్వరగా చేయాలి'

జైనథ్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని మినీ స్టేడియం నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం గ్రామంలో రూ.3.58 కోట్ల వ్యయంతో చేపట్టే మినీ స్టేడియం నిర్మాణ పనులను అధికారులు, నాయకులతో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ కుందన్ పాండే, ఎంపీడీవో వెంకట్‌రాజ్, ఏఈ హరీష్, సబ్ ఇంజనీర్ ఎండి అఖిల్, బీజేపీ మండలాధ్యక్షులు కట్కం రాందాస్, ప్రధాన కార్యదర్శి పోతారాజు రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.అశోక్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ అడ్డి రుకేష్ రెడ్డి, నాయకులు ఎనుగు రాకేష్ రెడ్డి, అస్తక్ సుభాష్, క్రీడాకారులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

నూతన డీఈవోను కలిసిన కరాటే బృందం



చిన్నారి శాన్వికను సన్మానిస్తున్న డీఈవో

నిర్మల్ అర్బన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల నూతనంగా వచ్చిన జిల్లా విద్యాధికారిని కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేశారు. ఈ సందర్భంగా చిన్నారి శాన్వికను జిల్లా విద్యాధికారి సన్మానించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ తేజేంద్రసింగ్ భాటియా, సెక్రటరీ భూషణ్, ట్రెజరీ శ్రీకాంత్, టెక్నికల్ డైరెక్టర్ స్వామి, వైస్ ప్రెసిడెంట్ మృణాళిని, జాయింట్ సెక్రెటరీ గైక్వాడ్ రాజ్‌కుమార్, జ్ఞానతేజ, తదితరులు పాల్గొన్నారు.

నిగ్వా విద్యార్థినికి వ్యాసరచన పోటీలో మొదటి ర్యాంకు

కుభీర్, నవంబరు (ఆంధ్రజ్యోతి) 23 : మండలంలోని నిగ్వా గ్రామ జడ్పీ హెచ్ఎస్ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని కదం ప్రియంక వ్యాసరచన పోటీల్లో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్ తెలిపారు. భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్యసాయిబాబా జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించి పోటీల్లో ప్రియాంక ప్రతిభ కనబరిచింది. శనివారం విద్యార్థినికి జిల్లా కేంద్రంలోని పెన్షనర్ భవన్‌లో సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా పాఠశాల స్థాయిలో మొదటి స్థాయిలో 10వ తరగతి విద్యార్థి వైష్ణవి, ద్వితీయ బహుమతి సోలంకీ శృతీ 9వ తరగతిలు నిలిచినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కుభీర్, నవంబరు (ఆంధ్రజ్యోతి) 23 : మండల కేంద్రంలోని యశోద అనే మహిళ ఇటీవల పాము కాటుతో మృతిచెందగా శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్‌రావుపాటిల్ బాధిత కుటుంబ సభ్యుడు బొడ్డు పోతన్నకు రూ. 10వేల నగదును అందజేశారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట బీజేపీ సీనియర్ నాయకులు పుప్పాల లింగం, తదితరులున్నారు.

సర్వే వివరాలు తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

ముథోల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర కుటుంబ సర్వే వివరాలను తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మండల నోడల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లోని మండల అభివృద్ధి కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయంలో శనివారం సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచే సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. మండలంలోని సుమారు 12,650 కుటుంబాలకు సంబంధించి సర్వే పూర్తి చేశామన్నారు. సంబంధిత వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్‌లో పొందుపరిచేందుకు పటిష్ఠమైన చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్‌లో సర్వే వివరాలను నమోదు చేసి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈయన వెంట ఎంపీడీవో శివ కుమార్, తదితరులున్నారు.

పొరపాట్లు చేయొద్దు

దిలావర్‌పూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ, కుల గణన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో పొరపాట్లు చేయొద్దని ఎంపీవో గోవర్ధన్ సిబ్బందికి సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆన్‌లైన్ చేయడంలో ఒక్క తప్పు జరిగితే దాని పర్యావసనం వేరుగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో లబ్దిదారులు ఇబ్బంది పడకుండా జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలన్నారు. ఏమైనా అనుమానాలుంటే తెలుసుకుని నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.

సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ పరిశీలన

లక్ష్మణచాంద, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని ఎంపీడీవో రాధారాథోడ్ శనివారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, కుల గణన సర్వేకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు కంప్యూటర్‌లో నమోదు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. కార్యక్రమంలో ఆమెతో పాటు ఎంపీవో అమీర్‌ఖాన్, తదితరులున్నారు.

పౌష్టికాహారం అందించాలి



పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇస్తున్న దృశ్యం

లక్ష్మణచాంద, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : చిన్నారులకు గర్భంలో ఉన్నప్పటి నుంచి వెయ్యి రోజుల వరకు పౌష్టికాహారం అందించాలని వరల్డ్ విజన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన శిక్షణలో వరల్డ్ విజన్ మేనేజర్ బ్రహ్మన్న పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో వరల్డ్ విజన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశావర్కర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఒక్కరోజు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పలు అంశాలపై వివరించారు. శక్తి మిషన్ కో-ఆర్డినేటర్ సవిత మాట్లాడుతూ.. ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్, ఫ్యాట్ కలిపిన ఆహారమే పౌష్టికాహారమన్నారు. సూపర్‌వైజర్ భాగ్యవతి మాట్లాడుతూ... ప్రతి తల్లి పౌష్టికాహారాన్ని పొందుకోనేలా చూడాలన్నారు. సీడీపీవో నాగమణి మాట్లాడుతూ... పౌష్టికాహార లోపం లేని సమాజంగా మన ప్రాంతాలు ఉండాలని కోరారు. కార్యక్రమంలో సీడీపీవో నాగమణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యవతి, శక్తి మిషన్ జిల్లా కో-ఆర్డినేటర్ సవిత, రిసోర్స్‌పర్సన్ జ్యోతి, తదితరులు హాజరయ్యారు. వరల్డ్ విజన్ మేనేజర్ బ్రహ్మన్న, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వరల్డ్ విజన్ సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



తేమ శాతాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

సోన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం సోన్‌లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి వినోద్ శనివారం సందర్శించారు. రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని పరిశీలించి, తేమను సరి చేసుకొని ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

బీఆర్ఎస్ హయాంలోనే కుంభకోణాలు

● డీసీసీబీ చైర్మన్ అడ్డిభోజారెడ్డి

ఆదిలాబాద్ అర్బన్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): అధికారంలో ఉన్న పదేండ్లలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని కాని ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత కాంగ్రెస్, సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని డీసీసీబీ చైర్మన్ అడ్డిభోజారెడ్డి ఎద్దేవ చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగురామన్న ఆరోపణలను శనివారం ప్రజాజాసేవ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్యాగాలతో సాధించిన తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడిన యేడాది కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు, రెండు వందల యూనిట్ల కరెంట్, 500 రూపాయలకే గ్యాస్ ఇవ్వడం, పది లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా ఇచ్చామన్నారు.

అడవి కుక్కల దాడిలో జింక మృతి

● పులి దాడి అంటూప్రచారం

● కాదని వివరణ ఇచ్చిన అధికారులు

భోథ్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఘన్‌పూర్ అటవీ ప్రాంతంలో అడవి కుక్కలు జింకపై దాడి చేశాయి. అయితే శనివారం పలువురు అటవీ ప్రాంత సమీపంలో రైతులు జింకను గమనించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. కొంత మంది రైతులు పులి దాడి చేసిందంటూ ప్రచారం చేయడంతో మండలంలో సంచలనంగా మారింది. అయితే ఈ విషయమై రేంజీ అధికారి వివరణ కోరగా అడవి కుక్కల దాడిలో జింక మృతి చెందిందని అయితే పులి దాడి చేయలేదని పేర్కొన్నారు.



మృతిచెందిన జింక

108లో ప్రసవం



ప్రసవించిన మహిళ, బిడ్డతో సిబ్బంది

బోథ్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన సంధ్య అనే మహిళకు శనివారం ఒంటి గంట 45 నిమిషాలకు తీవ్రమైన పురిటినొప్పులు రాడంతో కుటుంబసభ్యులు 108కు సమాచారం అందించారు. దీంతో రాత్రిపూట సిబ్బంది వాహనంలో బయలుదేరారు. తీవ్రమైన నొప్పులతో బాధపడుతున్న ఆమెను బోథ్ ఆసుపత్రికి తీసుకువస్తుండగా అంబులెన్స్‌లోనే పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. కుచలాపూర్ గ్రామం సమీపంలోకి రాగానే నొప్పులు తీవ్రం కావడంతో సిబ్బంది విషయాన్ని స్థానిక ఆసుపత్రి వైద్యులు స్మితకు సమాచారం అందించారు. ఆమె సలహా మేరకు సిబ్బంది బిక్కు గోపి పైలెట్ సంతోష్‌లు సుఖ ప్రసవం జరిగేలా చూశారు. ఆమెకు రెండవ కాన్పు సుఖవంతంగా కావడంతో కుటుంబీకులు సిబ్బందిని అభినందించి హర్షం వ్యక్తపరిచారు. అంతేగాక తల్లి బిడ్డను స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు.

తలమడుగులో వందశాతం సర్వే పూర్తి

తలమడుగు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే మండలంలో వంద శాతం పూర్తి అయిందని వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ప్రారంభించడం జరిగిందని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. మండలంలో గత వారం రోజులుగా 11,200 ఇండ్లను ఇంటింటికి అధికారులు వెళ్లి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. సర్వే నిర్వహణ కోసం 104 మంది అధికారులు పది మంది సూపర్ వైజర్లు విధులు నిర్వహించారన్నారు. అదే విధంగా డాటా ఎంట్రీ కోసం 22 కంప్యూటర్లను ఆపరేటర్లను నియమించడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ నమోదులో ఇలాంటి తప్పుడు దొర్లకుండా పకడ్బందీగా డాటా నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజమోహన్, ఎంపీవో సుధీర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ దత్తత తీసుకున్న కానిస్టేబుల్



జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో తహసీల్దార్, కానిస్టేబుల్

నర్సాపూర్(జి), నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కృష్ణ చౌహన్ నర్సాపూర్(జి) మండలానికి చెందిన జడ్పీఎస్ఎస్ పాఠశాలను దత్తత తీసుకున్నారు. నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిలను ఆదర్శంగా తీసుకొని చౌహన్ కృష్ణ కూడా విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించడం, పదోతరగతి విద్యార్థులకు 100 శాతం ఫలితాలు తీసుకురావాలని ఆలోచనతో స్కూల్‌ను దత్తత తీసుకున్నారు. సమస్యలతో వచ్చిన బాధితులకు తనదైన శైలిలో కౌన్సిలింగ్ ఇచ్చి వాళ్ల సమస్యలను పరిష్కరిస్తారు. వారు ప్రభుత్వ అధికారులు, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండడం వల్ల వారు విధులు నిర్వహించే ప్రాంతంలో వారికంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. స్కూల్ దత్తత తీసుకోవడానికి అవకాశం వచ్చిన జిల్లా ఎస్పీకి, నర్సాపూర్ మండలం ఎమ్మార్వో సోమ శ్రీనివాస్, గిర్దావర్ వేణుగోపాల్, హెడ్ మాస్టర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. నర్సాపూర్ మండలం ఎంఈవో కిషన్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకోవడం చాలా మంచి ఆలోచన అన్నారు.

వైభవంగా కొనసాగుతున్న చండీ యాగం



హోమంలో పాల్గొన్న భక్తులు

నిర్మల్ కల్చరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలో శ్రీవైష్ణవ ఆయుత చండీ యాగం వైభవంగా కొన సాగుతోంది. ఈ నెల 8న శ్రీకృష్ణ సర్వానంద స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాగంలో ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్ రెడ్డి దంపతులతో పాటు కాళేశ్వరం మాజీ డైరెక్టర్ కోటిపల్లి దేవేందర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, తదితర ప్రముఖులు హాజరయ్యారు. యాగశాలలో హోమ గుండాల వద్ద పండితులు హోమం నిర్వహిస్తున్నారు. సుదర్శన యాగం, నరసింహ స్వామి, ఉమా మహేశ్వర, సీతారామ, వరసిద్ధి వినా యక కళ్యాణోత్సవాలతో పాటు కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సమీప గ్రామాలతో పాటు ఇతర జిల్లాల నుంచి యాగాన్ని తిలకించేందుకు ప్రజలు తరలివస్తున్నారు. అన్నదానం నిర్వహిస్తున్నారు. సోమవారంతో యాగం ముగియనుంది.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

భోథ్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సోనాల గ్రామానికి చెందిన తుల మల్లయ్యను మహారాష్ట్ర వైపు వెళుతున్న బస్సు శనివారం మధ్యాహ్నం ఢీకొట్టింది. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయనను బోథ్ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచన మేరకు ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడి నుంచి మరింత మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా సాయంత్రం 7 గంటల ప్రాంతంలో మృతి చెందాడు.

దొరికేతేనే దొంగ!

(5వ పేజీ తరువాయి...)

అనుమానం రాకుండా పట్టపగలే అక్రమ రవాణాకు పాల్పడుతూ సరిహద్దులు దాటిస్తున్నట్లు తెలుస్తుంది.

అడపాదడప తనిఖీలు

జిల్లాకు వచ్చిపోయే వాహనాలను తనిఖీలు చేస్తూ అక్రమ దందాలకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా సరిహద్దుల్లో ఏడు చెక్‌పోస్టులను ఏర్పాటుచేసిన అడపాదడపాగానే తనిఖీలు కనిపిస్తున్నాయి. దీంతో అక్రమ దందాలకు అడ్డుకట్ట పడడం లేదు. జిల్లా, మహారాష్ట్ర సరిహద్దుల్లో బోథ్ మండలం ఘన్‌పూర్, తలమడుగు మండలం లక్ష్మీపూర్, బేల మండలం శంకర్‌గూడ, భీంపూర్, జైనథ్ మండలాల్లోని చెక్‌పోస్టుల్లో నిరంతరంగా తనిఖీలు జరగడం లేదన్నా ఫిర్యాదులు వస్తున్నాయి. సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేయకపోవడంతో వచ్చిపోయే వాహనాలపై సరైనా నిఘా నిపించడం లేదంటున్నారు. పగలు కొంత వరకు అధికారులు అప్రమత్తంగానే ఉంటున్నా..రాత్రి వేళలో మాత్రం చెక్‌పోస్టు తనిఖీలు నామమాత్రంగానే కనిపిస్తున్నాయి. కొన్ని చోట్ల చెక్‌పోస్ట్ సిబ్బంది అక్రమ దందాలకు పరోక్ష సహకారాన్ని అందిస్తున్నారనన్న ఆరోపణలు లేకపోలేదు. చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తే జిల్లాల్లో అక్రమ రవాణా చట్టవ్యవతిరేక కార్యకలాపాలు ఎలా సాగుతున్నాయో అధికారులకే తెలియాలి మరీ!!

రోడ్డు నిర్మాణంతోనే గ్రామాల అభివృద్ధి

● ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

జైనథ్, నవంబర్ 23(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో ఆయా గ్రామాలు రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం మండలంలోని ఆకూర్ల గ్రామంలో రూ.90 లక్షల పనులను అధికారులు నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటలు ఇతర సామాగ్రిని ఇతర ప్రాంతాలకు తరలించాలంటే రహదారుల నిర్మాణం అత్యవసరమన్నారు. కార్యక్రమంలో పంచాయతీ డీఈ కుందన్ పాండే, ఏఈ హరీష్, బీజేపీ మండలాధ్యక్షులు కట్కం రాందాస్, ఉపాధ్యక్షులు బింగి వెంకన్న, నాయకులు ఎల్టీ అశోక్ రెడ్డి, ముకుందరావ్, దత్త, వేణు, బోయర్ విజయ్, ఆకూర్ల, గ్రామస్థులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య శిబిరాలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 23(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి పీహెచ్‌సీ పరిధిలోని పిప్పల్‌దరి సబ్ సెంటర్‌లోని అసోద, బొప్పాపూర్ గ్రామాల్లోని గర్భిణులకు డాక్టర్ సర్ఫరాజ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త పరీక్షలు, నిర్వహించి రక్త హీనతతో ఉన్న మహిళలకు ఐరన్ ఇంజక్షన్ అవసరం ఉన్న వారికి అంకోలి, ఇంద్రవెల్లి ఆస్పత్రికి వెళ్లి ఐరన్ ఇంజక్షన్ వేపించుకోవాలన్నారు. ఆకు కూరాలు కూరగాయలు తిని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు మరప ముయ్యాల మోతి, పవర్ ప్రేమ్‌సింగ్, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సత్యసాయి జన్మదిన వేడుకలు



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

నిర్మల్ కల్చరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగ సంఘ భవనంలో శనివారం భగవాన్ సత్యసాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సత్యసాయి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేకపూజలు చేశారు. సాయి దీక్ష సేవా సమితి అధ్యక్షుడు లక్కడి జగన్మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... సత్యసాయి దీన జనానికి అండగా నిలిచి సేవాభావం చేశారన్నారు. ప్రజలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలన్నారు. ఎంసీ లింగన్న, సత్యసాయి సేవా సంస్థ సభ్యులు భీంసేన్, తదితరులు పాల్గొన్నారు. ఇటీవల బంగారు పతకం అందుకున్న విద్యార్థి అమృతవర్షిణిని అభినందించారు.

మర్లపల్లి పాఠశాలలో కంటి వైద్య పరీక్షలు

భోథ్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మర్లపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాలలో శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 106 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా ఇరువురికి దృష్టి లోపం ఉండటంతో కళ్ల అద్దాలను అందించారు. వైద్య పరీక్షలను అంధత్వ నివారణ సంస్థ డాక్టర్ వీణ సాగర్, ఆప్తాల్మిక్ అధికారి భాస్కర్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మాండ్లు పాల్గొన్నారు.

డీఈవోను సన్మానించిన జిల్లా ట్రస్మా నాయకులు



డీఈవోను సన్మానిస్తున్న ట్రస్మా నాయకులు

నిర్మల్‌కల్చరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోత) : నిర్మల్ డీఈవో రామారావును శనివారం జిల్లా ట్రస్మా నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి కే.గంగన్న, పద్మనాభ గౌడ్, చంద్రగౌడ్, రమేష్, సాయన యాదవ్, రాజేందర్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్ర యూనిట్ సందడి

ఖానాపూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్, రాకింగ్ రాకేష్ నిర్మించిన కేశవ చంద్ర రమావత్ చిత్ర యూనిట్ శనివారం ఖానాపూర్‌లో సందడి చేసింది. ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి భూక్యాజాన్సన్ నాయక్ క్యాంపు కార్యాలయానికి కేశవ చంద్ర రమావత్ (కేసీఆర్) యూనిట్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిత్ర బృందాన్ని ఘనంగా సన్మానించారు. చిత్ర యూనిట్ సభ్యులు భూక్యా జాన్సన్ నాయక్‌ను సత్కరించారు.

బ్రిడ్జిని ఢీకొని లారీ బోల్తా

భైంసా రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాటేగాం గ్రామ సమీపంలో శనివారం జాతీయ రహదారిపై ఉన్న బ్రిడ్జిని లారీ ఢీకొని బోల్తా కొట్టింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుజరాత్ నుంచి విజయవాడకు వెళ్తున్న లారీ భైంసా మండలం మాటేగాం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై వంతెనను ఢీకొని బోల్తా పడింది. వంతెన మధ్యలో ఉండటం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నిర్మల్ నుంచి భైంసాకు వెళ్లే వాహనాలకు చింతల్‌బోరి మార్గం ద్వారా దారి మళ్లించిన పోలీసులు భైంసాకు వెళ్లవచ్చని వాహనదారులకు తెలిపారు. స్వల్ప గాయాలతో బయటపడ్డ డ్రైవర్ బయటపడ్డాడు. పోలీసులు క్రేన్ తెప్పించి బ్రిడ్జిపై ఉన్న లారీని క్రేన్ ద్వారా తీయించారు. ఈ క్రమంలో వాహనదారులకు రాకపోకలు యథాస్థితిగా సాగాయి.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

నేరడిగొండ, నవంబరు23(ఆంధ్రజ్యోతి): నేరడిగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని హెచ్ఈఓ పవార్ రవీందర్ తెలిపారు. శనివారం మండలంలోని తర్నం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఈఓ మాట్లాడుతూ ఔట్‌పేషెంట్‌లకు వైద్య సేవలు, టీ హబ్ ద్వారా 56 రకాల రక్తపరీక్షలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి, ఆరోగ్య కేంద్రంలో ఇన్‌పేషెంట్ల కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు సేవలు అందుతున్నాయని ఈ సదుపాయాన్ని మండల ప్రజలు వినియో గించుకోవాలని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

నేరడిగొండ, నవంబరు23 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని తన నివాసంలో నేరడిగొండ మండలంలోని రాజూర గ్రామానికి చెందిన దయానంద్‌కి రూ.60వేలు, బోథ్ మండలంలోని పిప్పల్‌ధరి గ్రామానికిచెందిన ఓస దీపికాకి రూ.14000, హారికకి రూ.21వేలు, దేవ్‌రావ్‌కు రూ.19,500లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిదన్నారు. కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, అశోక్ తదితరులున్నారు.

క్రీడల్లో రాణించాలి : మాజీ మంత్రి జోగురామన్న

ఆదిలాబాద్ అర్బన్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): గల్లీ నుంచి రంజి ట్రోఫీ వరకు ఎదిగేలా క్రీడాకారులు నైపుణ్యాలను ప్రదర్శించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. ఆదిలాబాద్ క్రికెట్ లీగ్‌సీజన్ 13 పోటీలను డైట్ మైదానంలో నిర్వహిస్తున్నారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని జాతీయ గీతాన్ని ఆలపించి నంతరం టాస్‌వేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం బ్యాటింగ్ చేసి ఉత్సాహ పరిచారు. తొలి మ్యాచ్ ఎలెవన్‌స్టార్, టీఎంసీసీ జట్ల జరిగింది. ముందుగా ఇటీవల మృతి చెందిన క్రీడాకారులు సాగర్, చిన్ని చిత్రపటాలకు పుష్పాంజలి సమర్పించారు. వారి ఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రహ్లాద్, సాజిదొద్దిన్, పరమేశ్వర్, పండ్ల శ్రీను, జగదీశ్ పాల్గొన్నారు.

రిమ్స్‌లో మరో అరుదైన చికిత్స విజయవంతం

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని రిమ్స్ సూపర్‌స్పెషలిటీ ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేస్తూ వైద్యులు గుర్తింపు తెచ్చుకుంటున్నారు. తాజాగా ఆదిలాబాద్‌కు చెందిన నర్సవ్వ అనే వృద్ధురాలి మెడలో నుంచి దాదాపు కిలోన్నర థైరాయిడ్ కణితిని తొలగించారు. అంకాలజిస్ట్ శ్రీకాంత్, ఈఎన్‌టీ సర్జన్ సత్యానారాయణ, అనస్థీషియా బృందం గంటన్నర పాటు శ్రమించి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.

యాంటీ బయోటిక్స్ అతిగా వాడితే దుష్పరిణామాలు ...

యాంటీ బయోటిక్ మందులను అతిగావాడొద్దని ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జైసింగ్ రాథోడ్ సూచించారు. రిమ్స్ ఆధ్వర్యంలో మెడికో, నర్సింగ్ విద్యార్థులు, సిబ్బందితో యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ అవగాహన ర్యాలీ శనివారం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ మాట్లాడుతూ వైద్యుల సూచనల మేరకు మాత్రమే మందులను తీసుకోవాలన్నారు. యాంటీ బయోటిక్స్ అతిగా వాడితే కలిగే దుష్పరిణామాలను వివరించారు.

ఉట్నూర్‌లో బీజేపీ సంబరాలు

ఉట్నూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడంతో ఉట్నూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు శనివారం ప్రకటించడంతో ఉట్నూర్ మండల కేంద్రంలోనిక అంబేద్కర్‌చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర నాయకులు రితేష్‌రాథోడ్ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా రితేష్‌రాథోడ్ మాట్లాడుతూ యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్ర మంత్రి అమిత్‌షాల ఆధ్వర్యంలో మహారాష్ట్ర విజయం బీజేపీ పరం అయింది అన్నారు.

నార్నూర్ : మహారాష్ట్ర అసెంబ్లీ ఫలితాల గెలుపుపై మండల కేంద్రంలో బీజేపీ పార్టీ సంబరాలు చేసుకున్నారు. జిల్లా నాయకుడు బిక్కురాథోడ్ పార్టీ కార్యకర్తలు ప్రజలుకు స్వీట్‌లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలు కాదు యావత్ ప్రపంచం మోదీ వైపు చూస్తుంది. ఇక ముందు ఎలాంటి ఎన్నికలు వచ్చి కేవలం బీజేపీ పార్టీ జెండాలు ఎగురు వేస్తది అని ఆయన అభిప్రాయపడ్డారు. వారి వెంట నాయకులు బోలా రితేష్, శ్రవణ్, రాజు తదితరులున్నారు.

స్కానింగ్ సెంటర్ల దోపిడీ



■ ఆదిలాబాద్‌లో స్కానింగ్, డయాగ్నోస్టిక్ సెంటర్ల దందా ■ వైద్య పరీక్షల పేరిట ఇష్టారాజ్యం ■ టెస్టులకు వాళ్లు పెట్టిందే రేటు.. ■ తప్పుడు రిపోర్టులతో ప్రజలకు తప్పని తిప్పలు ■ పట్టించుకోని వైద్య, ఆరోగ్య శాఖాధికారులు

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): వైద్య పరీక్షల పేరిట ప్రైవేట్ డయాగ్నోస్టిక్, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ప్రజలను దోచుకుంటున్నారు. వారు చెప్పిందే రేటు అన్నట్లుగా చెల్లించాల్సి వస్తుండడంతో జనం విలవిల్లాడుతున్నారు. వైద్యుడి మాటను కాదని.. మరో చోట పరీక్షలు చేయించుకునే ధైర్యం లేక ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్ల నిర్వాహకులు పెట్టిన ఫీజును చెల్లించలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీనంతటికీ వైద్యులు, సెంటర్ల నిర్వాహకులు మధ్య జరిగే కమీషన్ల వ్యవహారమే కారణమన్నది జనమెరిగిన సత్యం.. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న డయాగ్నస్టిక్, స్కానింగ్ కేంద్రాల దోపిడీపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

విచ్చలవిడిగా డయాగ్నోస్టిక్ సెంటర్ల దందా

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పలు డయాగ్నోస్టిక్, స్కానింగ్ సెంటర్లు రోగులను పీల్చిపిప్పిచేసే కేంద్రాలుగా మారాయి. తమ లాభాలతోపాటు దళారులకు, రిఫరల్ వైద్యులకు ఇవ్వాల్సిన కమీషన్లను కూడా రోగి నుంచి వసూలు చేస్తున్నారు. దళారీ వ్యవస్థను పెంచి పోషిస్తూ రోగులకు అవసరం లేకపోయినా వివిధ రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు. రోగుల నుంచి వీరు వసూలు చేసే సొమ్ములో 50 శాతం కమీషన్లు దళారులకు, రిఫరల్ వైద్యులకు చెల్లిస్తున్నారు. ఇదంతా ఒక ఎత్తయితే ఈ కేంద్రాల్లో పరీక్షల నాణ్యతా ప్రమాణాలు కూడా అంతంత మాత్రమే ఉంటున్నాయని రోగులు వాపోతున్నారు. గుర్తింపు పొందిన సెంటర్లతోపాటుగుర్తింపు లేని సెంటర్లు కూడా వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇష్టారీతిన అధిక ధరల వసూలు

ఆదిలాబాద్ పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లలో విచ్చలవిడిగా డబ్బులు దండుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. స్కానింగ్ సెంటర్‌కు వచ్చే రోగులకు కనబడేలా ధరల పట్టికలు ఏర్పాటు చేయడం లేదు. కట్టిన డబ్బులకు సంబంధించిన రీసిప్ట్‌లను కూడా ఇవ్వడం లేదని రోగులు వాపోతున్నారు.

మామూళ్ల మత్తులో వైద్య, ఆరోగ్య శాఖ

ప్రైవేట్ డయాగ్నోస్టిక్, స్కానింగ్ సెంటర్ల పనితీరుపై నిరంతరం నిఘా పెట్టాల్సిన వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు మామూలుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డయాగ్నోస్టిక్, స్కానింగ్ సెంటర్లపై నాణ్యత ధరల విషయంలో నిరంతరం తనిఖీలు చేయకుండా మౌనంగా ఉండడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా చట్టాలను పకడ్బందీగా అమలు చేసి నిబంధనలను తుంగలో తొక్కుతున్న ఆయా సెంటర్ల నిర్వాహకులపై నిఘా పెట్టి.. పటిష్ట చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

తప్పుడు రిపోర్టులతో తిప్పలు

స్కానింగ్ సెంటర్లలో అధిక ధరలు వసూలు చేయడమే కాకుండా తప్పుడు రిపోర్టులు ఇస్తూ ప్రజలకు తిప్పలు తెస్తున్నారు. తాజాగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ కాలనీకి చెందిన గర్భిణీ ఇటీవల ఓ ఆడ శిశుకు జన్మనిచ్చింది. శిశు రోజు మూత్ర విసర్జన సమయంలో ఏడవడం, ఆరోగ్య సమస్యలు రావడంతో పిల్లల వైద్య నిపుణుడికి చూపించారు. అతడు కడుపు స్కానింగ్ చేయించాలని సూచించగా.. స్థానిక టీఎస్టీటీఎస్ సమీపంలోని ఓ స్కానింగ్ సెంటర్‌కు చిన్నారిని తీసుకెళ్లారు. అక్కడ వారు ఒకే కిడ్నీ ఉందని రిపోర్ట్ ఇచ్చారు. దీంతో కుటుంబీకులు షాక్‌కు గురయ్యారు. గతంలో అదే స్కానింగ్ సెంటర్‌లో స్కానింగ్ చేయించినప్పుడు గర్భంలో ఉండగా పిండం బాగుందని.. ఇప్పుడు శిసు పుట్టాక ఒకటే కిడ్నీ అంటూ స్కానింగ్ సెంటర్ వైద్యులు ఇచ్చిన రిపోర్టులతో చిన్నారి కుటుంబీకులను ఆందోళనకు గురై వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ విషయం బయటకు పొక్కితే తమ ప్రాక్టీస్‌కు ఇబ్బందవుతుందని భావించిన ఆస్పత్రికి చెందిన ఇద్దరు వైద్యులు పాప కుటుంబీకులతో బేరసారాలకు దిగినట్లు సమాచారం.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

: నరేందర్ రాథోడ్, డీఎంహెచ్‌వో, ఆదిలాబాద్



స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రత్యేక బృందంతో స్కానింగ్ సెంటర్ల నిర్వాహకంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం. ప్రజల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవు. అర్హత లేని వారితో వైద్య పరీక్షలు చేయిస్తే కఠినంగా వ్యవహరిస్తాం.



భైంసాలో నిరసన ప్రదర్శనలు చేపట్టిన టీపీడీపీఎంఏ శ్రేణులు

నాలుగో రోజూ నిరవధిక బంద్

● మూడేళ్ల ఫీజు బకాయిలు చెల్లించాలని

ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల డిమాండ్

భైంసా, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): తమకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు చేపట్టిన కళాశాలల నిరవధిక బంద్ శనివారం నాటికి నాల్గో రోజుకు చేరింది. గత నెలలో సమస్య పరిష్కారం కోసం గాను సమ్మె బాట పట్టిన ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం ఇచ్చిన హామీతో నాలుగు రోజుల పాటు కొనసాగించిన కళాశాలల నిరవధిక బంద్‌ను విరమించాయి. అయితే హామీల అమలును ప్రభుత్వం విస్మరించిన నేపథ్యంలో ఈనెల 20నుంచి జిల్లావ్యాప్తంగా ఉన్న 23 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు మరోమారు నిరవధిక బంద్ చేపట్టాయి. కళాశాల నిరవధిక బంద్ నాలుగు రోజులు గడిచినా.. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన కానరావడం లేదు. సమస్య పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ఈ క్రమంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ విద్యార్థి సంఘాలు, వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఉద్యమానికి సిద్ధమవుతున్నాయి.

● **కష్టంగా మారిన నిర్వహణ**

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పైనే ఆధారపడిన యాజమాన్యాలు, ప్రైవేటు కళాశాలలు నడుపుతున్నాయి. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఖర్చులన్నీ యాజమాన్యాలు భరించాల్సి వస్తోంది. జిల్లావ్యాప్తంగా రూ.10 కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. మూడేళ్లుగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలకు సిబ్బంది జీతాలు చెల్లింపు, కాలేజీల నిర్వహణ భారంగా మారింది. నెలల తరబడి వేతనాలు అందక ఆయా కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారు. రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహించినా ఫలితం లేదు. దీంతో కాలేజీల యాజమాన్యాలు నిరవధిక బంద్ నిర్వహిస్తున్నాయి.

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

: చంద్రకాంత్, ఉపాధ్యక్షుడు, ఏబీవీపీ, భైంసా డివిజన్



పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలపై ఆర్థిక భారం పడుతోంది. కళాశాల బంద్‌తో సెమిస్టర్ పరీక్షలు ఆలస్యమయ్యే అవకాశముంది. ప్రభుత్వం వెంటనే డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి. జాప్యానికి తావులేకుండా ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన బాట పడుతాం

ప్రభుత్వ తీరుతో విద్యార్థులకు కష్టనష్టాలు

: గంగాప్రసాద్, బీజేవైఎం, భైంసా డివిజన్ ప్రతినిధి



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్ అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల తీరుతో డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులు కష్టనష్టాల పాలవుతున్నారు. ఫీజు బకాయిల కోసం ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలలబంద్ వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా అకాడమిక్ వాతావరణం దెబ్బతినే పరిస్థితులు నెలకొన్నాయి. సెమిస్టర్ పరీక్షలకు ఇబ్బంది కలుగుతుంది. ఫీజు బకాయిల విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలి. లేకపోతే ఉద్యమాలు నిర్వహిస్తాం.

ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

: డా.కిరణ్ కోమ్రేవార్, బీఆర్ఎస్ ప్రతినిధి, ముథోల్ నియోజక వర్గం



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల ఆర్థిక పరిస్థితులు, నిర్వహణ వ్యయ భారాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేయాలి. కాంట్రాక్టర్లకు వేల కోట్ల బిల్లులు చెల్లిస్తున్న రేవంత్‌రెడ్డి సర్కార్ పేద పిల్లల బోధనా రుసుములు, మెస్ బిల్లులు స్కాలర్‌షిప్‌లు చెల్లించడానికి బడ్జెట్ లేదా? అని ప్రశ్నించారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ తీరుతో డిగ్రీ పీజీ కళాశాలల విద్యార్థులు అన్నివిధాలుగా ఇక్కట్లు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇకనైనా కాలయాపన విధానాలకు స్వస్తి పలికి ఫీజు బకాయిల విడుదలకు సత్వరమే చర్యలు చేపట్టాలి. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాజీలేని రీతిలో ఉద్యమం చేపడతాం.

దశ మారనున్న తుర్కం చెరువు!

● పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కసరత్తు ● బాడ్ వాచ్‌కు అనువైన ప్రాంతంగా రానున్న రోజుల్లో ఏర్పాట్లు ● రాత్రి చెరువు వద్ద బస చేయనున్న అటవీ అధికారులు, ఐటీ కోస్ బృందంలోని సభ్యులు



తుర్కం చెరువు అలుగును పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారులు



అతిథుల కోసం ఏర్పాటు చేసిన గుడారాలు



● నల్దుర్తిలో తుర్కం చెరువులో మాట్లాడుతున్న పీసీసీఎఫ్ ఏలూసింగ్ మేరు

మామడ, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లా మామడ, కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను రోజుకో రీతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయి. కవ్వాల్ టైగర్ జోన్‌ను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే అటవీ శాఖ ఏకో టూరిజం పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టారు. అందులో భాగంగా మామడ మండలంలోని దిమ్మదుర్తి అటవీ రేంజ్ పరిధిలోని నల్దుర్తి గ్రామ సమీపంలోని తుర్కం చెరువు అలాగే పొన్కల్ గ్రామంలోని యంగన్న చెరువులు నిజాం కాలంలో నిర్మించారు. వీటిని తిలకించడానికి శనివారం హైదరాబాద్ నుంచి అటవీ అధికారులు, ఐటీ కోస్ బృందం సభ్యులు వచ్చారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో వీరికి అన్ని ఏర్పాట్లు చేశారు. వీరు రాత్రి ఈ చెరువు వద్ద బస చేసి ఆదివారం అధికారులు, బృందం సభ్యులు చెరువులను తిలకించి వీటి పుట్టుకపూర్వోత్తరాలను, పక్షుల వివరాలను తెలుసుకోనున్నారు. వీరి ప్రతిపాదనల మేరకు చెరువులు పర్యాటకంగా అభివృద్ధి చెందుతాయని అధికారులు అంటున్నారు. అనంతరం ఇక్కడి నుంచి కవ్వాల్‌లోని అభయారణ్యం తిలకించడానికి వెళ్లనున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ వైల్డ్ లైఫ్ ఏలూసింగ్ మేరు, సీసీఎఫ్ శర్వానంద్, డీఎఫ్‌వో నాగిని భాను, ఎఫ్‌డీవోలు భవాని శంకర్, రవీందర్, ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్ రావు, అవినాస్, రామకృష్ణ, అనిత, ఎఫ్ఎస్‌వోలు సంధ్య, శ్రీనివాస్, అన్నపూర్ణ, పలువురు ఫారెస్ట్ అధికారులు, 40 మంది ఐటీ కోస్ బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



నల్దుర్తి తుర్కం చెరువు ఇదే..

అలంకారప్రాయంగా సోలార్ వాటర్ హీటర్

● భైంసాలోని ఆశ్రమ పాఠశాలలో చన్నీటితో స్నానానికి విద్యార్థులకు తప్పని తిప్పలు ● పట్టించుకోని నిర్వహణాధికారులు

భైంసా, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): వసతి గృహంలోని విద్యార్థినీలు శీతకాలంలో చల్లనీ నీటితో స్నానం చేసేందుకు పడుతున్న పాట్లను తొలగించేందుకు గాను భైంసాలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన సోలార్ వాటర్ హీటర్ పథకం అలంకార ప్రాయంగా మారింది. అంతేకాకుండా లక్షకు పైగా రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన పథకం రెండు సంవత్సరాల కాలంగా పనిచేయకుండా ఉన్నప్పటికి మరమ్మత్తులు నిర్వహింపచేసి వినియోగంలోకి తీసుక వచ్చేందుకు గాను పాఠశాల నిర్వాహకులు, గిరిజన సంక్షేమ శాఖాధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ఫలితంగా వేడి నీటి లభ్యత లేక చన్నిటితో స్నానం చేసేందుకు గాను నిత్యం తంటాలు పడుతున్నారు.

● **పెరిగిన చలి తీవ్రత**

గత వారం రోజులుగా ఇక్కడి ప్రాంతంలో చలి తీవ్రత పెరిగింది. ఉదయం 7 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకొని ఉంటోంది. ట్యాంక్‌లలోని నీరంతా చలి దాటికి ఐస్‌వాటర్‌ల చల్లగా ఉంటోంది. ఇలాంటి నీటితో స్నానాలు చేసేందుకు గాను విద్యార్థినీలు అవస్థలు పడుతున్నారు. చలిదాటితో విలవిలలాడిపోతున్న విద్యార్థినీలు చల్లనీ నీటితో స్నానం చేసి గజగజ వణికిపోతున్నారు. చల్లనీ నీటితో స్నానాలు కారణంగా పలువురు విద్యార్థినీలు వ్యాధుల బారిన పడుతున్నారు.



● ఆశ్రమ పాఠశాలలో నిరుపయోగంగా మారిన సోలార్ పరికరాలు

జర దేఖో!!

● **పట్టించుకునే వారేరి?**

సోలార్ వాటర్ హీటర్ పనిచేయకున్నప్పటికీ మరమ్మతులు నిర్వహించే విషయాన్ని ఇటు అధికారులు, అటు పాఠశాల నిర్వాహకులు విస్మరిస్తున్నారు. అవసరమైన మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకువచ్చే అంశాన్ని పట్టించుకునే వారే కరువయ్యారంటున్నారు.. పాఠశాల నిర్వాహణాధికారులతో పాటు పరిశీలనలు, తనిఖీలకు వచ్చే అధికారులకు సైతం అలంకారప్రాయంగా మారిన సోలార్ వాటర్ హీటర్ పథకాన్ని వినియోగంలోకి తీసుకవచ్చే చర్యలు చేపట్టాలని ఎన్ని మార్లు విజ్ఞప్తి చేసిన ఎవరు స్పందించడం లేదని విద్యార్థినులు వాపోయారు.



నాణ్యమైన భోజనాన్ని అందించాలి : ఎంఈవో శంకర్

దిలావర్‌పూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని మండల విద్యాధికారి కస్తూరి శంకర్ అన్నారు. శనివారం దిలావర్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, భోజనం రుచికరంగా ఉంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటపాత్రలు, వంటగదిని శుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వంట చేసేటప్పుడు నిర్లక్ష్యంగా ఉండొద్దన్నారు. ప్రతిరోజు మెనూ తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

సివిల్ సప్లయ్‌కు సీఎంఆర్

మిల్లింగ్ చేస్తున్న దృశ్యం



- 21,793 ఎంటీఎస్ బియ్యం పెండింగ్
- బకాయిపడ్డ 40 రైస్‌మిల్లులు
- 2023-24 ఖరీఫ్ సీఎంఆర్‌కు ఈ నెల 30 వరకు గడువు

నిర్మల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : 2023-2024 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన బకాయి సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐ నుంచి సివిల్ సప్లయ్‌కు బదలాయించారు. మొదట ఎఫ్‌సీఐకి సీఎంఆర్ బియ్యాన్ని కేటాయించగా ఇప్పటి వరకు 74,149 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎఫ్‌సీఐకి నిబంధనల ప్రకారం అప్పగించారు. మొత్తం 2023-2024 ఖరీఫ్ సీజన్‌కులో 1,42,759 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సీఎంఆర్ కోసం రైస్‌మిల్లులకు కేటాయించారు. ఈ కేటాయింపులకు అనుగుణంగా 95,942 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అప్పజెప్పాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు ఆయా రైస్‌మిల్లులు 74,149 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అప్పజెప్పినా ఇంకా 21,793 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇవ్వాల్సి ఉంది. మొత్తం 76 రైస్‌మిల్లులకు గానూ 40 రైస్‌మిల్లులు ఈ 21,793 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అప్పజెప్పాల్సి ఉన్నా ఇప్పటి వరకు ఆ దిశగా కదలిక లేదు. ఇప్పటికే ఎఫ్‌సీఐ పలుసార్లు సీఎంఆర్ బియ్యం విషయంలో రాష్ట్ర సర్కారుకు లేఖలు రాసినా ఫలితం కనిపించలేదు. ఇలాంటి పరిణామాల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం 2023-2024 సీఎంఆర్ బకాయి బియ్యాన్ని ఇక రాష్ట్ర పౌర సరఫరాల శాఖకు కేటాయించారు. మొత్తం 76 రైస్‌మిల్లులకు గానూ 40 రైస్‌మిల్లులు బకాయిలున్న కారణంగా ఈ రైస్‌మిల్లులకు ఈ సారి సీఎంఆర్ ధాన్యాన్ని కేటాయించడం లేదు. ఇప్పటికే 90 శాతానికి పైగా సీఎంఆర్‌ను అప్పజెప్పిన రైస్‌మిల్లులకు మాత్రమే ఈ సారి సీఎంఆర్ ధాన్యాన్ని మిల్లింగ్ కోసం కేటాయిస్తున్నారు. కాగా 2023 - 2024 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ బియ్యాన్ని ఈ నెల 30లోగా అప్పజెప్పాలని నిబంధనలు విధించారు. మరో వారం రోజుల్లోగా గడువు ముగియనున్నా ఇప్పటి వరకు 40 రైస్‌మిల్లుల యజమాన్యాలు బకాయి పడ్డ సీఎంఆర్ బియ్యాన్ని ఇవ్వకపోవడం చర్చకు తావిస్తోందంటున్నారు. గడువు సమీపిస్తున్నా రైస్‌మిల్లుల యజమాన్యాలు మాత్రం సీఎంఆర్ విషయంలో మొదటి నుంచి అవలంభిస్తున్నట్లుగానే మొండి వైఖరి ప్రదర్శిస్తుండడం పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే 2023-2024 సంవత్సరానికి సంబంధించి బకాయి సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐ నుంచి తప్పించి సివిల్ సప్లయ్ శాఖకు అలర్ట్ చేయడంతో ఇక రైస్‌మిల్లర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవంటున్నారు. రాష్ట్రస్థాయిలోనే ఈ సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉంటుంది గనక రైస్‌మిల్లర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని అంటున్నారు. అయితే ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో మాత్రం గత బకాయిలున్న రైస్‌మిల్లులకు మాత్రం తిరిగి సీఎంఆర్‌ను ఇప్పటి వరకు కేటాయించలేదు. బకాయి బియ్యం చెల్లిస్తేనే ఈ సారి సీఎంఆర్ కేటాయింపులుంటాయని అలాగే బ్యాంకు షూరిటీల నిబంధనలు కూడా వర్తిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు.

ఎఫ్‌సీఐ నుంచి సివిల్ సప్లయ్‌కు

కాగా 2023-2024 సీఎంఆర్‌కు సంబంధించిన బకాయి బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ నుంచి తప్పించింది. ఎఫ్‌సీఐ నిబంధనలు చాలా కఠినతరంగా ఉండడమే కాకుండా ప్రతీయేట కేటాయించిన పూల్‌కు అనుగుణంగా సీఎంఆర్ బియ్యాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. అయితే 2022 ఖరీఫ్ సీజన్ నుంచి పలు రైస్‌మిల్లు యజమాన్యాలు సిండికేట్‌గా ఏర్పడి సీఎంఆర్ విషయంలో అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. అధికారులు తనిఖీలు చేసి పలు మిల్లులపై కేసులు సైతం నమోదు చేశారు. దీనికి తోడుగా మొత్తం జిల్లాలోని 17 రైస్‌మిల్లులను డిఫాల్టర్లుగా అధికారులు ప్రకటించి మిల్లులకు భారీ జరిమానాలు విధించడమే కాకుండా కేసులు సైతం నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సీజన్‌లో సీఎంఆర్‌పై ఏర్పడుతున్న గందరగోళానికి తెర దించాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగా 2022-2023 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ బకాయి బియ్యాన్ని ఎఫ్‌సీఐకి కాకుండా సివిల్ సప్లయ్ శాఖకు కేటాయించి ఆ బియ్యాన్ని వెంటనే అప్పగించాలంటూ రైస్‌మిల్లర్లకు హుకుం జారీ చేశారు. అయితే ఎఫ్‌సీఐ నుంచి తప్పించి సివిల్ సప్లయ్ శాఖకు సీఎంఆర్ బకాయి బియ్యం వ్యవహారం మారడంతో ఇక ఎఫ్‌సీఐ ద్వారా ఇబ్బందులు ఏర్పడబోవంటున్నారు.

నవంబరు 30 వరకు గడువు

కాగా 2020-2024 సీఎంఆర్ బియ్యాన్ని సర్కారుకు అప్పజెప్పేందుకు గానూ ఈ నెల 30 వరకు గడువు విధించారు. ఇప్పటికే రెండు, మూడు సార్లు ఈ గడువును పొడగించినా రైస్‌మిల్లర్లు మాత్రం బియ్యాన్ని అప్పగించకుండా జాప్యం చేస్తూ వస్తున్నారు. అయితే మరోసారి ఈ నెలాఖరు వరకు ప్రభుత్వం గడువును విధించింది. మొత్తం 2023-2024 ఖరీఫ్ సీజన్‌లో 1,42,759 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి సీఎంఆర్ కోసం రైస్‌మిల్లులకు అందించారు. అయితే మొత్తం రైస్‌మిల్లులు 95,945 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీఎంఆర్ కింద సర్కారుకు అప్పగించాల్సి ఉంది. ఇప్పటి వరకు 74,149 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అప్పగించిన రైస్‌మిల్లర్లు ఇంకా 21,793 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇవ్వాల్సి ఉంది. ఈ బియ్యాన్ని మొదట్లో మాదిరిగా ఎఫ్‌సీఐకి కాకుండా సివిల్ సప్లయ్స్ శాఖకు అప్పగించాల్సి ఉంటుంది. కాగా మరో వారం రోజులు మాత్రమే గడువు ఉండడంతో ఈ గడువులోగా ధాన్యాన్ని అప్పగిస్తారో లేదో అనే అంశంపైనే అందరి దృష్టి కేంద్రీకృతమవుతోంది.



ఉచిత వైద్య శిబిరం ఉపయోగించుకోవాలి : చైర్మన్



వైద్య శిబిరం ప్రారంభిస్తున్న ఈశ్వర్

నిర్మల్‌కల్చరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ప్రజల ఆరోగ్యపరీక్షలకు నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరం ఉపయోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. సోఫీనగర్‌లో హ్యాండ్ హెప్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి, దంత, బీపీ, ఈసీ జీ, రక్త తదితర పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు ఎస్. దయానంద్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు



ఎమ్మెల్యే రామరావ్ పాటిల్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ ప్రతినిధులు

భైంసా, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో పార్టీ విజయ ఢంకా మోగించడాన్ని పురస్కరించుకొని శనివారం భైంసాలో బీజేపీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నాయి. ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పాటిల్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు స్థానిక ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ నుంచి జాతీయ రహదారి వరకు ర్యాలీగా తరలివచ్చి విజయోత్సవ సంబరాలు చేపట్టాయి. టపాసులు కాల్చుతూ, మిఠాయిలు తినిపించుకుంటూ పార్టీ శ్రేణులు సంబరాలు జరిపాయి. ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పాటిల్ మాట్లాడుతూ ప్రధాని మోదీ చేపట్టిన ప్రగతి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన సంస్కరణలు మహారాష్ట్రలో బీజేపీ కూటమీ విజయానికి సోపనాలుగా మారాయన్నారు.

విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు రావాలి : డీఐవో



ఓజేటీని పరిశీలిస్తున్న డీఐవో

ముథోల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా కళాశాలకు రావాలని డీఐవో పరుశురాం అన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఆయన సందర్శించారు. ఒకేషనల్ విద్యార్థులకు జరుగుతున్న ఆన్‌జాబ్ ట్రైనింగ్ (ఓజేటీ)ని పరిశీలించారు. విద్యార్థుల హాజరుపట్టికతో పాటు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. విద్యార్థులు ప్రతి రోజు కళాశాలకు వచ్చినట్లయితే అధ్యాపకులు బోధిస్తున్న పాఠ్యాంశాలను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. అమ్మనాన్న కన్న కలలను సహకారం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీల్‌కుమార్ తదితరులున్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీమ్స్ నిధులు విడుదల చేయాలి

నిర్మల్ కల్చరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్‌అవైలబుల్ పాఠశాల విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.175 కోట్ల నిధులు విడుదల చేయాలని సీపీఐఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలో సుమారు 25 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. రెండేళ్లుగా నిధులు చెల్లించడం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వం ఎనిమిది నెలల బకాయిలు చెల్లించలేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బిల్లులు చెల్లించక పోవడం శోచనీయమన్నారు. యాజమాన్యాలు విద్యార్థులకు భోజనం, వసతి కల్పించలేకపోతున్నారన్నారు.

క్యాంపస్‌లో ఎస్పీ బిజీ.. బిజీ

- దినమంతా విద్యార్థులతో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎస్పీ
- విద్యార్థులతో ఫొటోలు



విద్యార్థులతో కలిసి వాకింగ్ చేస్తున్న జిల్లా ఎస్పీ, వైస్‌చాన్స్‌లర్



ఎస్పీతో విద్యార్థినులు

బాసర, నవంబర్, 23 (ఆంధ్రజ్యోతి) : బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీలో మార్పునకు తొలి అడుగుపడింది. జిల్లా ఎస్పీ జానకిషర్మిల దత్తత తీసుకున్న తర్వాత తొలిరోజు శనివారం వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు కూడా సంతోషంగా సెల్ఫీలు దిగుతూ ఎస్పీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయమే వాకథాన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో పాటు వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ గోవర్ధన్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రణధీర్, ఏఎస్పీ అవినాష్ కుమార్ శాతవాహన మైదానం నుంచి ఏకోపార్క్ వరకు వాకింగ్ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని తీసుకున్నారు. దినమంతా విద్యార్థులతో గడిపారు. ఇటీవలే వరుస ఘటనలతో విషాదంలో ఉన్న క్యాంపస్ ఎస్పీ కార్యక్రమాలతో కొంత ఊరట లభించింది. గతంలో కఠిన నిబంధనలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు వాటిని ఎస్పీ దృష్టికి తేవడంతో కొన్నింటిని చర్చించి పరిష్కరించారు.

మత్తు పదార్థాల తనిఖీకి జాగిలాలు : ఎస్పీ

నిర్మల్‌కల్చరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గంజాయి, డ్రగ్స్ తనిఖీ కోసం జాగిలాలు వినియోగించనున్నట్లు ఎస్పీ జానకిషర్మిల తెలిపారు. శనివారం వైఎస్ఆర్ కాలనీలో జాగిలాలతో తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసు శాఖ పని చేస్తోందని ఎస్పీ అన్నారు. అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. డ్రగ్స్ సేవించే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. మాదక ద్రవ్యాలు సాగు చేసినా, సేవించినా సమాచారం తెలియజేయాలన్నారు. తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ప్రవీణ్‌కుమార్, రామకృష్ణ, ఎస్సైలు లింబాద్రి, రవికుమార్, డాగ్‌స్క్వాడ్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.

కనకాపూర్ శివారులో పులిసంచారం



పులి అడుగులు

లక్ష్మణచాంద, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కనకాపూర్ గ్రామ శివారులో పులి సంచరిస్తున్నట్లు శనివారం ఆనవాళ్లు కనిపించాయి. గ్రామస్తులు, అటవీ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... కనకాపూర్ గ్రామశివారులో పులి సంచరిస్తున్నట్లు పలువురు తెలుపగా అటవీశాఖ సిబ్బంది సుదూర ప్రాంతాలను పరిశీలించారు. ఆ ప్రాంతాల్లో పులి సంచరించినట్లు ఉన్న గుర్తులను (పులి అడుగులను) గుర్తించారు. కాబట్టి సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

కొనుగోళ్లలో వేగం పెంచాలి : అడిషనల్ కలెక్టర్



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్

నర్సాపూర్(జి), నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాంపూర్ గ్రామంలో డీఆర్‌డీఏ ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం అడిషనల్ కలెక్టర్ కిషోర్‌కుమార్ తనిఖీ చేశారు. ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోళ్లలో వేగం పెంచి, సూచించిన మిల్లులకు ఎప్పటికప్పుడు ధాన్యాన్ని తరలించాలన్నారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను ట్యాబ్‌లో పొందుపరచాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో డీఎస్‌వో కిరణ్ కుమార్, సీసీ ముత్యం, మహిళా సంఘం సభ్యులున్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

- కలెక్టర్ అభిలాష



పిల్లల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు సరైన పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని నాయుడు వాడలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి శనివారం తనిఖీ చేశారు. పిల్లల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీ, బాలింత మహిళలతో పాటు కిశోర బాలికలకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్ ఆయాను అభినందించారు. చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో నాగమణి, ఏసీడీపీవో నాగలక్ష్మి, సూపర్‌వైజర్ విజయగౌరీ, అంగన్‌వాడీ టీచర్ శాలిని, ఆయా స్వరూప తదితరులున్నారు.

తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల (టీజీవో) జిల్లా కార్యవర్గం ఏకగ్రీవం



ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

నిర్మల్ అర్బన్, నవంబరు 23 (ఆంధ్ర జ్యోతి) : నిర్మల్ పట్టణంలోని హోట్‌మారుతి ఇన్‌లో జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల కార్యవర్గం ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల నిర్వహణ అధికారులు ఏ.పరమేశ్వర్ రెడ్డి, ఎన్. శ్రీనివాసులు అధ్యక్షతన ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పీజీ గంగారెడ్డి అధ్యక్షుడిగా, సహా అధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా శంకర్, గోవర్ధన్, గోదావరిలు, సెక్రటరీగా దాత్రిక రమేష్, సంయుక్త కార్యదర్శులుగా మహమ్మద్ మీరాజుద్దీన్, సుదర్శన్, రాణిలు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రవి కుమార్, ప్రచార కార్యదర్శిగా ఇ.విష్ణువర్ధన్, కార్యాలయ కార్యదర్శిగా రాజమల్లు, సాంస్కృతిక కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్, క్రీడల కార్యదర్శిగా వినోద్ కుమార్, సభ్యులుగా కిరణ్ కుమార్, అరుణ్ కుమార్, జై రామ్, అరుణశ్రీలు ఎన్నికైనట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.